ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి సీఎం సహాయనిధికి భద్రకాళి ప్రొడక్షన్ తరపున రూ.10 లక్షల విరాళాన్ని అందజేసిన సినీ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా, ప్రణయ్ రెడ్డి వంగా.

సిగాచి బాధితులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచి ఇండస్ట్రీస్ లిమిటెడ్‌లో జరిగిన ప్రమాద ఘటన బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉందని సీఎస్...హైకోర్టుకు తెలిపారు. ఆ ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున పరిహారం చెల్లించినట్టు వివరించారు. తీవ్రంగా గాయపడిన వారికి రూ.10 లక్షలు, స్వల్పంగా గాయపడిన వారికి రూ.5 లక్షల చొప్పున చెల్లించామని చెప్పారు. పటాన్‌చెరు మండలం పాశమైలారం పారిశ్రామికవాడలోని సిగాచి పరిశ్రమలో జూన్ 30న సంభవించిన దారుణ పేలుడు ఘటనలో 46 మంది మరణించారనీ, 28 మంది గాయపడ్డారనీ, మరో 8 మంది ఆచూకీ లభ్యం కాలేదని తెలిపారు. ఈ ఘటనపై సిట్‌తో దర్యాప్తు చేయించాలని బాబురావు అనే రిటైర్డు సైంటిస్ట్ వేసిన పిల్‌ను చీఫ్ జస్టిస్ ఏకే సింగ్, జస్టిస్ మొహియుద్దీన్‌తో కూడిన డివిజన్ బెంచ్ శుక్రవారం విచారించింది. ఫ్యాక్టరీలో భద్రతా నిబంధనలను అమలు చేయకపోవడం వల్ల ఎక్కువ ప్రాణ నష్టం వాటిల్లిందనీ, బాధిత కార్మికుల కుటుంబాలకు పరిహారం చెల్లింపులో జాప్యం జరిగిందని పిటిషనర్ తరపు అడ్వొకేట్ వసుధ నాగరాజ్ చెప్పారు. కౌంటర్‌పై వాదనలు వినిపించేందుకు సమయం కావాలని కోరారు. దీనిపై ప్రభుత్వం తరపున అడిషనల్ అడ్వొకేట్ జనరల్ తేరా రజనీకాంత్‌రెడ్డి వాదిస్తూ... మృతుల కుటుంబాలకు, గాయపడిన వారికి పరిహారం చెల్లించినట్లు చెప్పారు. రాష్ట్ర, కేంద్ర ఉపాధి

ప్రయోజనాల చట్టాల ప్రకారం బాధితులందరికీ పరిహారం చెల్లింపులు ఉన్నాయని వివరించారు. మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున సాయం అందిస్తాం, సిగాచీ, కార్మిక శాఖ భాగస్వామ్యంతో ఆ మొత్తం చెల్లిస్తామంటూ సీఎం ప్రకటించారని గుర్తు చేశారు. ఘటన జరగ్గానే ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేసినట్టు కోర్టుకు తెలిపారు. భద్రతా లోపాలు, నియంత్రణ చర్యలు లేకపోవడం, అత్యవసర పరిస్థితుల్లో సంసిద్ధత లేకపోవడమే ప్రమాదానికి కారణమని కమిటీ ప్రాథమికంగా తేల్చిందనీ, అయితే సమగ్ర నివేదిక రావాల్సి ఉందన్నారు. ప్రమాదం గురించి తెలియగానే హైడ్రా నుంచి 265, ఎన్డీఆర్ఎఫ్ 25, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపకశాఖ నుంచి 350, జిల్లా పోలీస్ నుంచి 200, టీజీఎస్పీ నుంచి 9 మంది సహాయక చర్యల్లో పాల్గొన్నారని వివరించారు. 43 మంది మరణ ధ్రువీకరణ పత్రాలను వారి కుటుంబ సభ్యులకు అందజేశామనీ, మరో మూడు మృతదేహాలకు సంబంధించిన మరణ ధ్రువీకరణ పత్రాలు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. ఆచూకీ తెలియని 8 మంది మరణ ధ్రువీకరణ పత్రాల కోసం ప్రభుత్వానికి కలెక్టర్ లేఖ రాశారని వివరించారు ఘటన జరిగిన వెంటనే సీఎం ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ తక్షణ సాయం కింద మృతుల కుటుంబాలకు రూ.లక్ష చొప్పున, గాయపడిన వారి కుటుంబాలకు రూ.50 వేల చొప్పున పరిహారం అందించారని తెలిపారు. కలెక్టర్, కార్మికశాఖ, విపత్తుల నిర్వహణ శాఖ, పోలీసులు, పరిశ్రమల శాఖల నుంచి నివేదికలు తెప్పించినట్టు కౌంటర్‌లో వివరించారు.

నమిత హోమ్స్ నిర్మాణంపై హైకోర్టు స్టే

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం ఇజ్జత్‌నగర్‌లో నమిత్ హోమ్స్ చేపట్టిన 25 అంతస్తుల 360 లైఫ్ బహుళ అంతస్తుల నిర్మాణాలపై హైకోర్టు స్టే విధించింది. అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేయడంపై ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. శ్రీముఖ్ నమిత హోమ్స్‌కు గత అనుమతులను నిలిపివేసిన జీహెచ్ఎంసీ మరో నెల రోజులకే ఎలాంటి మార్పులు చేర్పులు లేకుండా అనుమతులు ఇవ్వడంపై విస్మయాన్ని వ్యక్తం చేసింది. నమిత హోమ్స్‌కు అనుమతులను పునరుద్ధరిస్తూ జూన్ 11న జీహెచ్ఎంసీ జారీ చేసిన ఆదేశాలను అందులో పార్టనర్ ఎర్రం విజయ్‌కుమార్ హైకోర్టులో సవాలు చేశారు. దీనిపై జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి శుక్రవారం విచారణ చేపట్టారు. ఫైర్, ఎయిర్ పోర్టు అథారిటీ తదితరుల నుంచి ఎన్వోసీలు సమర్పించలేదని, ప్లాన్‌కు విరుద్ధంగా అదనపు సెల్లార్‌లు నిర్మిస్తున్నారని, మేలో నోటీసు జారీ చేసిన జీహెచ్ఎంసీ జూన్‌లో అనుమతులు ఇచ్చిందని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు.

గుడ్ల టెండరుకు గ్రీన్ సిగ్నల్

అంగన్‌వాడీలు, ప్రభుత్వ బడులు, హాస్టల్స్‌లోని విద్యార్థులకు గుడ్ల సరఫరా టెండర్‌ను సవాల్ చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది. పిటిషనర్‌కు రూ. లక్ష జరిమానా విధించింది. సెప్టెంబరు ఒకటి నుంచి వచ్చే ఏడాది ఆగస్టు 31వరకు ఎం.ఎ.ఫౌల్ట్రీ అండ్ ఫీడ్‌కు టెండరును ఖరారు చేయడాన్ని ఇబ్రహీంపట్నంకు చెందిన సిరిఫామ్స్ సవాల్ చేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేస్తూ జస్టిస్ నగేశ్ భీమపాక శుక్రవారం తీర్పు చెప్పారు. పిటిషనర్ గుడ్డు ధర రూ.6.69 పైసలకు టెండరు వేయగా, ప్రతివాది కంపెనీ రూ.6.10 కే వేసిందని ప్రభుత్వం చెప్పింది. ఈ టెండరులో జోక్యం చేసుకోలేమని హైకోర్టు స్పష్టం చేసింది. టెండరును అడ్డుకోవడానికి పిటిషన్ వేసిన పిటిషనర్‌కు రూ.లక్ష జరిమానా విధిస్తూ, పిటిషన్‌ను కొట్టేసింది.

రాష్ట్రంలో వచ్చే మూడ్రోజులు వానలు

- పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు
- శుక్రవారం 300కిపైగా ప్రాంతాల్లో వర్షం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో వచ్చే మూడ్రోజులు వర్షాలు పడే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి డాక్టర్ కె.నాగరత్న తెలిపారు. ఈ మేరకు పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ చేశారు. ఆ జాబితాలో హైదరాబాద్, ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, హన్మకొండ, జగిత్యాల, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల, కామారెడ్డి, కరీంనగర్, కొమ్రంభీం అసిఫాబాద్, మహబూబాబాద్, మహబూబ్‌నగర్, మంచిర్యాల, మెదక్, మేడ్చల్ మల్కాజిగిరి, ములుగు, నాగర్‌కర్నూల్, నారాయణపేట, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, వనపర్తి, వరంగల్, యాదాద్రిభువనగిరి, ఖమ్మం, నల్లగొండ జిల్లాలున్నాయి. పలు జిల్లాల్లో బలమైన ఉపరిత గాలులు వీచే అవకాశముంది.

శుక్రవారం రాత్రి పది గంటల వరకు రాష్ట్రంలో 307 ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కర్కగూడెం, ఆదిలాబాద్ మాల్వా మండలం రాంనగర్‌లో అత్యధికంగా 3.4 సెంటీమీటర్ల చొప్పున వర్షం కురిసింది.

మత్స్య సంపద అభివృద్ధి స్కీమ్‌పై విచారణ జరిపించాలి

- ప్రయివేటుగా చేపపిల్లల్ని కొనొద్దు
- ఫిష్‌పాండ్‌లు ఏర్పాటు చేయాలి
- చేపల మార్కెట్లను అభివృద్ధి చేయాలి : సీఎం రేవంత్‌రెడ్డికి ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణలో మత్స్య సంపద అభివృద్ధి కోసం ప్రారంభించిన రూ.1000 కోట్ల స్కీమ్‌పై విచారణ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అధ్యక్షులు ఎం.పద్మనాభరెడ్డి డిమాండ్ చేశారు. ప్రయివేటు వ్యక్తుల నుంచి చేపపిల్లలను కొనొద్దని సూచించారు. మత్స్యశాఖ ద్వారా చేప పిల్లల పెంపకం కోసం ఫిష్ పాండ్‌లు అభివృద్ధి చేయాలని కోరారు. చేపల మార్కెట్లను మరింత అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. శుక్రవారం ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. 2017లో ఆ స్కీమ్‌ను ప్రారంభించారనీ, వేయి కోట్ల ప్రణాళికలో రూ. 600 కోట్లు జాతీయ సహకార అభివృద్ధి సంస్థ (ఎన్‌సీడీసీ) నుంచి అప్పుగా, కేంద్రం గ్రాంటు రూ.200 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వ సబ్సిడీ రూ.56 కోట్లు, మత్స్యకారుల సొసైటీ సభ్యుల నుంచి రూ.144 కోట్లు కేటాయించబడిందని తెలిపారు. ఆ స్కీమ్ అమలు బాధ్యతను తెలంగాణ మత్స్యకారుల సహకారసంస్థకు అప్పగించారని గుర్తుచేశారు. మత్స్యకారుల జీవనప్రమాణాలు పెంచటం, ఏడాది పొడుగూత చేపల అందుబాటు పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. వాస్తవానికి చేపల పాండ్‌లు నిర్మించి అవసరమైన పిల్లలను ఉత్పత్తి చేసి చెరువుల్లో వదలాలని పేర్కొన్నారు. కానీ, ఎనిమిదేండ్లుగా ప్రయివేటు వ్యక్తుల నుంచి చేప పిల్లలను కొనుగోలు చేస్తున్నారనీ, ఆ పిల్లలు నాణ్యతగా ఉండట్లేదని తెలిపారు. దీని వల్ల ఆశించిన ఫలితాలు రావడం లేదని పేర్కొన్నారు. చేపల అమ్మకానికి 66 చేపల మార్కెట్ నిర్మాణానికి రూ.1471.8 కోట్లు ఖర్చుచేశారనీ, ఒక్క హైదరాబాద్ నగరంలోనే మూడు చేపల మార్కెట్లను రూ.669.60 కోట్లతో నిర్మాణం చేసినట్టు చూపారని వివరించారు. అవి నేటికీ పూర్తయి దాఖలాలు అయితే కనిపించట్లేదని తెలిపారు. ఎన్‌సీడీసీ ఇచ్చిన రూ.600 కోట్ల అప్పునకు వడ్డీ సాలీన 10.5 శాతం చొప్పున కట్టాలనీ, చెల్లింపులో ఆలస్యమైతే వడ్డీరేటు 11.5 శాతానికి పెరుగుతుందని తెలిపారు. దానికి తోడు 2.5 శాతం అపరాధ వడ్డీ కూడా చార్జ్ వేస్తారని గుర్తుచేశారు. 2017-18 నుంచి 2020-21 వరకు నాలుగేండ్లలో రూ. 600 కోట్ల అప్పు, రూ.200 కోట్ల కేంద్ర గ్రాంటు కలిపి రూ.800 కోట్లు ఎన్‌సీడీసీ విడుదల చేసిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సబ్సిడీ రూ.56 కోట్లు, లబ్దిదారుల వాటా రూ.144 కోట్ల వివరాలు లేవని ప్రస్తావించారు. అప్పుకుగానూ రాష్ట్ర ప్రభుత్వం రూ.543.98 కోట్ల అసలు, రూ. 243.26 వడ్డీ కలిపి మొత్తం రూ. 787.24 కోట్లు చెల్లించిందని గుర్తుచేశారు. నిధులైతే ఖర్చయ్యాయిగానీ ఫలితాలు కనిపించడం లేదని వాపోయారు. సాధారణంగా వర్షాకాల ప్రారంభం తర్వాత జులైలో చేపపిల్లలను చెరువుల్లో వదిలితే మార్చి వరకు అవి కిలోన్నర వరకు పెరుగుతాయని తెలిపారు. కానీ, ఈ ఏడాది చేప పిల్లల కొనుగోలుకు ఇప్పుడు టెండర్లు పిలిచారనీ, అక్టోబర్‌లో వేస్తే అవి ఎప్పుడు పెద్దవి అవుతాయని ప్రశ్నించారు. ఈ పథకం అమలులో జాప్యం వల్ల అటు మత్స్యకారులకు, ఇటు చేపలు తినే ప్రజలకు ప్రయోజనం లేకుండా పోయిందని తెలిపారు. ఈ నేపథ్యంలో దీనిపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

SESHACHAL TECHNOLOGIES LTD
CIN: L72200TG1994PLC154733
Registered Office: Plot No.57, Text Book Colony, Secunderabad, Hyderabad, Telangana-500009
Email: info@seshachal.com, **Website:**www.seshachal.com, **Phone:** 04032945858

31వ వార్షిక సర్వసభ్య సమావేశం, ఇ-ఓటింగ్ సమాచారపు ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా వీడియో కాన్ఫరెన్సింగ్ (వీసి) ద్వారా సోమవారం, 29 సెప్టెంబర్, 2025న మ.12.00 గం.లకు కంపెనీ యొక్క ముప్పైఒకటవ (31వ) వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహించబడును.

ముప్పైఒకటవ (31వ) ఏజిఎం నోటీసు మరియు ఆర్థిక సంవత్సరం 2024-25 కొరకు కంపెనీ యొక్క వార్షిక రిపోర్టు ఎలక్ట్రానిక్ కాపీలు అర్‌టిఏ-ఆర్తీ కన్సల్టెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో వారి ఇమెయిల్ ఐడిలను నమోదుచేసిన అట్టి సభ్యులందరికీ పంపబడినవి. సభ్యులు వారి ఇమెయిల్ ఐడిలను నమోదుచేయని వారిని కోరడమేమనగా మెయిల్ ద్వారా వార్షిక రిపోర్టు యొక్క కాపీని పొందుటకు కంపెనీ యొక్క రిజిస్ట్రార్ & ట్రాన్స్‌ఫర్ ఏజెంట్‌తో వారి ఇమెయిల్ ఐడిలను నమోదు చేసుకోవాలి. **కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 108 ప్రకారం, నోటీసులో పేర్కొన్న అన్ని తీర్మానాలపై ఎలక్ట్రానిక్ విధానం ద్వారా ఓటును వినియోగించు వసతి ఉంటుంది.**

ఎ) కంపెనీస్ (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) రూల్స్,2014 యొక్క రూల్ 20 మరియు సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్స్ 44తో చదవగల కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 108ను అనుసరించి, రిమోట్ ఇ-ఓటింగ్ వసతిని కంపెనీ దీని సభ్యులకు కటాఫ్ తేది నాటికి (భౌతిక రూపంలో కాని లేదా డిమేటీరియలైజ్డ్ రూపంలో వాటాలను కలిగిన) దీని సభ్యులకు ఏజిఎం సమయంలో ఇ-ఓటింగ్ సిస్టం ద్వారా ఓటింగ్ వసతి మరియు వీసి/ఓఎవిఎం ద్వారా ఏజిఎంలో పాల్గొనవచ్చును మరియుహాజరు కావచ్చును.

బి) ఎలక్ట్రానిక్ ఓటింగ్ ద్వారా ఓటింగ్ ప్రారంభ తేది & సమయం: 26 సెప్టెంబర్, 2025న ఉ.09.00గం.లకు ప్రారంభమగును మరియు ఎలక్ట్రానిక్ ఓటింగ్ ద్వారా ఓటింగ్ 28 సెప్టెంబర్, 2025న సా.5.00గం.లకు ముగియును.

సి) కటాఫ్ తేది (రికార్డు తేది) 22 సెప్టెంబర్, 2025న నాటికి భౌతిక రూపంలో లేదా డిమేటీరియలైజ్డ్ రూపంలో వాటాలను కలిగియున్న కంపెనీ యొక్క సభ్యులు ఎలక్ట్రానికల్లీ వారి ఓటును ఉపయోగించుకోవచ్చును.

డి) ఎలక్ట్రానిక్ ఓటింగ్ ద్వారా ఓటింగ్‌కు 28 సెప్టెంబర్, 2025న సా.5.00గం.ల తరువాత అనుమతి ఉండదు.

ఇ) ఎలక్ట్రానిక్ ఓటింగ్ సూచనల కొరకు కంపెనీ యొక్క 31వ వార్షిక సర్వసభ్య సమావేశంలో నోటీసులోని సూచనలను అనుసరించాలి.

ఎఫ్) రిమోట్ ఇ-ఓటింగ్‌చే వారి ఓటును వినియోగించిన తరువాత కూడాను సర్వసభ్య సమావేశంలో సభ్యులు హాజరు కావచ్చును కానీ సమావేశంలో మళ్ళీ ఓటును అనుమతి ఉండదు.

జి) ఇ-ఓటింగ్‌కు సంబంధించి ఏవేని ప్రశ్నలు లేదా సాధకబాధకల విషయంలో, తరుచుగా అడిగిన ప్రశ్నలు (ఎఫ్ఎక్యూస్) మరియు హెల్ప్ సెక్షన్ క్రింద www.evotingindia.com వద్ద లభించు ఇ-ఓటింగ్ మ్యానువల్స్‌ను పరిశీలించుకోవచ్చును లేదా helpdesk.evoting@cdslindia.com కు ఇమెయిల్ చేయవచ్చు లేదా ఎలక్ట్రానిక్ ఓటింగ్‌కు సంబంధించిన సాధక బాధకలను పరిష్కారించుటకు సంప్రదించండి: శ్రీ నితిన్ కుందర్ (022-23058738) లేదా శ్రీ మహబూబ్ లఖాని (022-23058534) లేదా శ్రీ రాకేష్ దల్వి (022-23058542).

బోర్డు ఉత్తర్వుల మేరకు
For **Seshachal Technologies Limited**
సం/-
ప్రభాకర్ రెడ్డి ఏడ్ల
(మేనేజింగ్ డైరెక్టర్ & సిఎఫ్ఓ)
DIN: 03627891

ప్రదేశం: హైదరాబాద్
తేది: 29-08-2025

పిల్లలకు అవగాహనా కార్యక్రమాలపై ప్రచారం చేయండి

- టీశాట్ సీఈఓ వేణుగోపాల్‌రెడ్డిని కోరిన చైల్డ్ రైట్ కమిషన్ చైర్‌పర్సన్ సీతాదయాకర్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

విద్య, ఉపాధి, ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం వంటి కార్యక్రమాల మాదిరిగానే పిల్లలకు అవగాహన కల్పించే, చైతన్యపరిచే కార్యక్రమాలను కూడా ప్రచారం చేయాలని టీశాట్ సీఈఓ బోదనపల్లి వేణుగోపాల్‌రెడ్డిని చైల్డ్ రైట్స్ కమిషన్ చైర్‌పర్సన్ కొత్తకోట సీతాదయాకర్‌రెడ్డి కోరారు. శుక్రవారం హైదరాబాద్‌లో టీశాట్ సీఈఓను ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమం, పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించాలని అలాగే పిల్లల కోసం కూడా ప్రత్యేక కార్యమాలు భవిష్యత్‌లో కమిషన్ నుంచి టీశాట్ ద్వారా చేస్తామని వేణుగోపాల్‌రెడ్డి హామీనిచ్చారు. డిజిటల్ మాధ్యమాల ప్రభావం పిల్లలపై చాలా ఉందనీ, పిల్లలతో పాటు వారి తల్లితండ్రులకు కూడా అవగాహన కల్పించే కార్యక్రమాలు చేస్తామని హామీనిచ్చారు. పిల్లల హక్కుల పరిరక్షణ, సామాజిక దురాచారాలు పాటించొద్దనీ, బాల్యవివాహాలు చేయొద్దని అవగాహన కల్పించే కమ్యూనిటీ క్యాంపైన్ ప్రతి నెలా టీ-శాట్ ద్వారా నిర్వహించాలని చైర్‌పర్సన్ సీతాదయాకర్ రెడ్డి కోరారు. డిజిటల్ మీడియా ప్రభావం, జేజే యాక్ట్, ఇతర చట్టాల అవగాహన కల్పించడం ద్వారా టీశాట్ ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో చైల్డ్ రైట్స్ కమిషన్ సభ్యులు వచన్ కుమార్, వందన గౌడ్, చందన, అపర్ణ, సరిత, ప్రేమలత అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల్లో 8వ స్థానంలో తెలంగాణ

- మరణాల్లో 10 వ స్థానం
- 'రోడ్ యాక్సిడెంట్స్ ఇన్ ఇండియా - 2023' నివేదికలో వెల్లడి
- మానవ తప్పిదాల వల్లే యాక్సిడెంట్లు...

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశ వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల్లో తెలంగాణ 8వ స్థానంలో... రోడ్డు ప్రమాద మరణాల్లో 10 వ స్థానంలో నిలిచింది. రాష్ట్ర వ్యాప్తంగా 22, 903 రోడ్డు ప్రమాదాలు జరగగా... ఈ యాక్సిడెంట్లలో 7,660 మంది ప్రాణాలు కోల్పోయినట్టు కేంద్రం వెల్లడించింది. అయితే.... ఘోరమైన యాక్సిడెంట్ల ర్యాంకింగ్స్ లో తెలంగాణ 22 వ స్థానంలో ఉన్నట్లు తెలిపింది. 2022 తో పోల్చితే రాష్ట్రంలో సుమారు వెయ్యికి పైగా ప్రమాదాలు పెరిగినట్లు తెలిపింది. ఇదే సందర్భంలో దేశ వ్యాప్త ప్రమాదాల్లో తెలంగాణ రాష్ట్ర భాగస్వామ్యం 4.8 గా, మరణాల్లో 4.4 గా నమోదు చేసినట్లు పేర్కొంది. అయితే మానవ తప్పిదాల వల్లే దేశంలో ప్రతియేటా రోడ్డు ప్రమాదాలు పెరగడానికి కారణమని వెల్లడించింది. ఇందులో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం, హెల్మెట్లు, సీట్ బెల్ట్ లు వంటి భద్రతా పరికరాలు వాడకపోవడం వల్లే జరుగుతున్నాయని తెలిపింది. దేశంలో రోడ్డు ప్రమాదాలకు సంబంధించి శుక్రవారం కేంద్ర రోడ్డు, రవాణా శాఖ 'రోడ్ యాక్సిడెంట్స్ ఇన్ ఇండియా - 2023' రిపోర్ట్ ను విడుదల చేసింది. ఆ ఏడాది దేశ వ్యాప్తంగా 36 రాష్ట్రాలు/యూటీల్లో 4, 80, 583 రోడ్డు ప్రమాదాలు జరిగినట్టు వెల్లడించింది. ఇందులో 1, 72, 890 మంది చనిపోయినట్టు వెల్లడించింది. 2022 తో పోల్చితే 2023 లో రోడ్డు ప్రమాదాలు 4.2 శాతం పెరిగినట్టు ఆందోళన వ్యక్తం చేసింది. ఇందులో 18-45 ఏండ్ల మధ్య వయసు గల యువకులే 66.4 శాతంగా ఉన్నట్టు పేర్కొంది. అయితే... దేశంలో అత్యధిక ప్రమాదాలు జరిగిన రాష్ట్రాల జాబితాలో తమిళనాడు(67,213) ఫస్ట్ ప్లేస్ లో ఉంది. 55,327 ప్రమాదాలతో మధ్య ప్రదేశ్, 48,091 యాక్సిడెంట్లతో కేరళ తర్వాతి స్థానాల్లో నిలిచాయి. అయితే ప్రమాదాల్లో మరణాల పట్టికలో... 23, 652 మరణాలతో యూపీ మొదటి ప్లేస్ లో ఉండగా, 18, 347 మరణాలతో తమిళనాడు సెకండ్ ప్లేస్, 15, 365 మరణాలతో మహారాష్ట్ర థర్డ్ ప్లేస్ లో ఉన్నట్లు రిపోర్ట్ లో వెల్లడించింది. మరణాల్లో అత్యధికంగా ద్విచక్ర వాహనదారులు(45శాంత) ఉన్నారని, ఆ తర్వాతి స్థానంలో పాదాచారులు ఉన్నట్టు తెలిపింది.

బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఇబ్రాం శేఖర్ బాధ్యతలు స్వీకరణ

- హాజరైన పార్టీ జాతీయ కోఆర్డినేటర్ అథర్ సింగ్‌రావు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఇబ్రాం శేఖర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లోని ఆ పార్టీ కార్యాలయంలో జాతీయ కో ఆర్డినేటర్ అథర్ సింగ్ రావుతో కలిసి ఆయన ఆయన మీడియాతో మాట్లాడారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ వర్గాలకు రాజ్యాధికారం సాధించడమే బీఎస్పీ అంతిమ లక్ష్యమని చెప్పారు. చిన్న రాష్ట్రాల ఏర్పాటుతోనే బహుజనులకు రాజ్యాధికారం దక్కుతుందని బలంగా నమ్మి, ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుకు 36 మంది బీఎస్పీ ఎంపీలు మద్దతు తెలిపారని గుర్తుచేశారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదాలు బూటకమనీ, ప్రత్యేక తెలంగాణ కోసం వేలాది మంది బహుజనులు ఆత్మహత్య చేసుకుంటే అధికారం మాత్రం అగ్రవర్ణాలకు దక్కిందని చెప్పారు. జనాభాలో 15 శాతం ఉన్న ఆధిపత్య కులాలు 85 శాతం ఉన్న ప్రజలను ఇంతకాలం పాలించడమేందని ప్రశ్నించారు. పదేండ్లు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ నీళ్లు,నిధులు, నియామకాల పేరుతో దోపిడీ చేసి, ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. అవుటర్ రింగ్ రోడ్, సాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమల ఏర్పాటు పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం జరిగిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఇబ్రాం శేఖర్‌కు స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సభలో జాతీయ కో ఆర్డినేటర్ అథర్ సింగ్ రావు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాల ఇన్‌చార్జ్‌గా ఎం.బాలయ్య తో పాటు స్టేట్ సెంట్రల్ కోఆర్డినేటర్లుగా దాగిళ్ళ దయానంద్, నిషాని రామచందర్ ప్రధాన కార్యదర్శులుగా బోయిని చంద్ర శేఖర్ ముదిరాజ్, బోడపట్ల ఈశ్వర్, మేతరి ప్రభు కుమార్, మంచాల శ్రీకాంత్ , కార్యదర్శులుగా శీలం అనితా రెడ్డి, లింగంపల్లి యాదగిరి, జాడి రాజు, కార్యవర్గ సభ్యులుగా ఎనగందుల వెంకన్న, మాతంగి అశోక్, కోశాధికారిగా నాయిని ప్రణయ్ కుమార్ లను నియమించారు.

STEADFAST CORPORATION LIMITED
CIN: L74999TG1995PLC037139
Regd. Off.: 8-2-293/82/J/B-60, Journalist Colony, Jubilee Hills, Hyderabad - 500033, Telangana
Phone:+91-40-23559550, **E-Mail:** steadfastcorp@gmail.com, **Website:** www.steadfastcorp.in

29వ వార్షిక సర్వసభ్య సమావేశం, రిమోట్ ఇ-ఓటింగ్ మరియు పుస్తక ముగింపు ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా వాణిజ్య నిర్వహణలో భాగంగా స్టెడ్‌ఫాస్ట్ కార్పొరేషన్ లిమిటెడ్ ('ద కంపెనీ') యొక్క 29వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజిఎం) వీడియో కాన్ఫరెన్సింగ్ (వీసి)/ఇతర దృశ్య శ్రవణ మాధ్యమాల ద్వారా (ఓఏవిఎం) ద్వారా **సోమవారం, 30 సెప్టెంబర్, 2024న మ.2.00గం.లకు (ఐఎస్టీకి)** నిర్వహించబడును. కంపెనీల చట్టం,2013లోని ("ద యాక్ట్")లోని నిబంధనలకు అనుగుణంగా మరియు సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్,2015లోని ("లిస్టింగ్ రెగ్యులేషన్స్") నిబంధనలు మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ద్వారా జారీ చేయబడిన సర్క్యులర్స్ ("ఎంసిఏ సర్క్యులర్స్") తేది.8 ఏప్రిల్, 2020,13 ఏప్రిల్, 2020, 5 మే, 2020, 13,జనవరి,2021, 14,డిసెంబర్,2021, మే5,2022, 28,డిసెంబర్,2022 మరియు 25,సెప్టెంబర్,2023 మరియు సెబి సర్క్యులర్ నెం.సెబి/హెచ్ఓ/సిఎఫ్‌డి/సిఎండి1/సిఐఆర్/పి/2020/79, తేది:12,మే,2020, సెబి/హెచ్ఓ/సిఎఫ్‌డి/సిఎండి2/సిఐఆర్/పి/2021/11, తేది:15,జనవరి,2021, సెబి/హెచ్ఓ/సిఎఫ్‌డి/సిఎండి2/సిఐఆర్/పి/2022/62, తేది:13,మే,2022, సెబి/హెచ్ఓ/డిడిహెచ్ఎస్/డిడిహెచ్ఎస్-ఆర్ఏసిపిడి1/పి/సిఐఆర్/2023/001, తేది:5,జనవరి,2023 మరియు సెబి/హెచ్ఓ/డిడిహెచ్ఎస్/పి/సిఐఆర్/2023/0164, తేది:6,అక్టోబర్,2023 ("సెబి సర్క్యులర్స్") ప్రకారం నోటీసులో పేర్కొన్న నిబంధనలకు అనుగుణంగా ఏజిఎం నిర్వహించబడును.

పైన పేర్కొన్న సర్క్యులర్స్‌ను అనుసరించి, ఏజిఎం నోటీసు మరియు ఆర్థిక సంవత్సరం 2023-24 కొరకు వార్షిక రిపోర్టును కంపెనీ/ డిపాజిటరీ పార్టిసిపెంట్స్‌తో ఇమెయిల్ ఐడిలను నమోదుచేసిన అట్టి సభ్యులకు ఎలక్ట్రానిక్ మాధ్యమం విధానంలో 04, సెప్టెంబర్, 2024న పంపబడినది మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.steadfastcorp.in లో కూడా అందుబాటులో ఉంటాయి మరియు సిడిఎస్ఎల్ వెబ్‌సైట్: www.evotingindia.com నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.

సవరించినట్లుగా కంపెనీస్ (మేనేజ్‌మెంట్ మరియు అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014లోని రూల్స్ 20తో చదవగల కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 108 మరియు సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 44ను అనుసరించి, సిడిఎస్ఎల్‌చే కల్పించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ సిస్టం (ఇ-ఓటింగ్) ఉపయోగిస్తూ ఏజిఎం నోటీసులో పేర్కొన్న అన్ని తీర్మానాలపై వారి ఓటును వినియోగించుటకు సదుపాయాన్ని సభ్యులకు కల్పించబడినది, సభ్యుల ఓటింగ్ హక్కులు 24 సెప్టెంబర్, 2024 (కటాఫ్ తేది) నాటికి కంపెనీ యొక్క వారు నిర్వహించిన ఈక్విటీ వాటాల నిష్పత్తిలో ఉంటాయి.

కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 91 నియమాలు మరియు దానిలోని వర్తించు రూల్స్‌ను అనుసరించి 29వ ఏజిఎం నిమిత్తం కంపెనీ యొక్క సభ్యుల రిజిస్టర్ మరియు వాటాబదిలీ పుస్తకాలు బుధవారం, 25 సెప్టెంబర్, 2024 నుండి సోమవారం, 30 సెప్టెంబర్, 2024 వరకు (రెండు రోజులతోకలిపి) మూసియుండును.

రిమోట్ ఇ-ఓటింగ్ విధానం 27 సెప్టెంబర్, 2024న ప్రారంభమగును మరియు 29 సెప్టెంబర్, 2024న ముగియును, ఈ వ్యవధి సమయంలో సభ్యులు ఎలక్ట్రానిక్ విధానం ద్వారా వారి ఓటును వేయవచ్చును. ఆ తరువాత సిడిఎస్ఎల్‌చే రిమోట్ ఇ-ఓటింగ్ మాడ్యూల్‌ను నిలిపివేయబడును. అట్టి సభ్యులు, వీసి/ఓఏవిఎం వసతిద్వారా ఏజిఎంలో హాజరు అవుతున్న మరియు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా తీర్మానంపై వారి ఓటును వేయనివారు, ఏజిఎం సమయంలో రిమోట్ ఇ-ఓటింగ్ సిస్టం ద్వారా ఓటువేయుటకు అర్హులు.

ఏజిఎంకు ముందుగా రిమోట్ ఇ-ఓటింగ్‌చే వారి ఓటును వినియోగించిన సభ్యులు వీసి/ఓఏవిఎం ద్వారా ఏజిఎంలో హాజరు కావచ్చును/ పాల్గొనవచ్చును కానీ, మళ్ళీ ఓటు వేయుటకు అనుమతి వుండదు.

కంపెనీ వాటాను కొనుగోలుచేసిన మరియు కంపెనీ ద్వారా ఎలక్ట్రానిక్ విధానం ద్వారా నోటీసును పంపించిన తరువాత కంపెనీ యొక్క సభ్యుడిగా మారినా మరియు కటాఫ్ తేదినాటికి వాటాలను కలిగియున్న ఎవరైనా వ్యక్తి, helpdesk.evoting@cdslindia.com కు అభ్యర్థనపంపించుటచే లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందవచ్చును. అయితే, ఇదివరకే రిమోట్ ఇ-ఓటింగ్ కొరకు సిడిఎస్ఎల్‌తో నమోదుచేసివుంటే అతను/ఆమె వారి ఓటును వినియోగించుటకు అతను/ఆమె ప్రస్తుతమున్న యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందవచ్చును.

ఇ-ఓటింగ్‌కు సంబంధించిన ఏదేని ప్రశ్నలు లేదా సమస్యల విషయంలో, మీరు తరచుగా అడిగిన ప్రశ్నలు (ఎఫ్ఎక్యూస్) మరియు హెల్ప్‌సెక్షన్ క్రింద వద్ద అందుబాటులో ఉన్న ఇ-ఓటింగ్ మ్యానువల్‌ను పరిశీలించవచ్చు లేదా helpdesk.evoting@cdslindia.com కు ఇమెయిల్ వ్రాయవచ్చును లేదా 18002255533పై కాల్‌చేయండి.

ఏజిఎం నోటీసు కంపెనీ యొక్క వెబ్‌సైట్:www.steadfastcorp.in, సిడిఎస్ఎల్: www.evotingindia.com వెబ్‌సైట్ వద్ద, మెట్రోపాలిటన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్: www.mesi.in లేదా mseindia.co.in లో అందుబాటులో ఉంటుంది.

steadfast corporation Limitied శ్రీ. కీసర వివేక్ రెడ్డి మేనేజింగ్ డైరెక్టర్ Email: steadfastcorp@gmail.com Tele Phone No: 040 - 23559550	M/s. XL Softtech System Limited, 3, సాగర్ సొసైటీ, రోడ్ నెం.2 బంజారాహిల్స్, హైదరాబాద్-500 034. తెలంగాణ Tele Phone No: 040-23545913 Email: xlfield@gmail.com

For **Steadfast Corporation Limited**
సం/-
కీసర వివేక్ రెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 07907507

ప్రదేశం: హైదరాబాద్
తేది: 30-08-2025

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
లీగల్ డిపార్ట్‌మెంట్, నెం.145, సంతోమ్ హై రోడ్డు, (మూడో అంతస్తు), మైలాపూర్, చెన్నై-600 004, ఫోన్: 044-4606 8200

డిమాండ్ నోటీసు

క్ర.సం.1 : **1) శ్రీమతి ఆముదాల మంజులత (రుణగ్రహీత& తనఖాపెట్టినవారు),** భర్త: శ్రీ ఎఎం శ్రీనివాస్ గాంధీ, నెం.178, శ్రీనివాస గాంధీనగర్, సవరాల స్ట్రీట్, చిన్న బజార్, నెల్లూరు, రాజ్య లక్ష్మీ మాల్ దగ్గర, ఆంధ్రప్రదేశ్-524001. **2) శ్రీమతి ఆముదాల లక్ష్మీ శ్రావణి(హామీదారు), తండ్రి: శ్రీ ఎఎం శ్రీనివాస్ గాంధీ,** 12-2-709, ఫ్లాట్ నెం.505, లక్ష్మీ ఎన్‌క్లేవ్, పద్మనాభ నగర్, మెహిదీపట్నం, పివి నరసింహారావు ఫ్లై ఓవర్, పిల్లర్ నెం.59, ఆసిఫ్ నగర్, హైదరాబాద్, తెలంగాణ-500028. **3) శ్రీ కాకులూరి సతీష్ బాబు (హామీదారు), తండ్రి: శ్రీ జయరామయ్య కాకులూరి,** నెం.2-323, గండ్ల వీధి, నవాబ్‌పేట్, స్టోన్‌హౌస్‌పేట్, నెల్లూరు, టూటౌన్‌పోలీస్ స్టేషన్స్ దగ్గర, ఆంధ్రప్రదేశ్-524002.

విషయం: మీ యొక్క అనగా **శ్రీమతి ఆముదాల మంజులతా** వారికి **ఎంటర్‌ప్రైజ్ లోన్ అగ్రీమెంట్ నెం.ఎస్ఇఎల్ఎల్3టిఎఫ్2206300008, తేది:30-06-2022 శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్) వారి ద్వారా మంజూరు చేయబడింది.**

ఇన్‌స్టాల్‌మెంట్ చెల్లించని కారణంగా **శ్రీమతి ఆముదాల మంజులతా** వారికి అందించిన రుణం **07-06-2024 తేదీన** నాన్ పెర్ఫామింగ్ అస్సెట్‌గా వర్గీకరించబడింది. సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం తమరికి **05-03-2025 తేదీన** డిమాండ్ నోటీసు జారీ చేయబడింది, సదరు డిమాండ్ నోటీసులో పేర్కొన్న వివరాల ప్రకారం **తేది:03-03-2025 నాటికి బకాయి ఉన్న రూ.66,17,729/- (రూపాయలు అరవై ఆరు లక్షల పదిహేడు వేల ఏడు వందల ఇరవై తొమ్మిది మాత్రమే)** మొత్తాన్ని భవిష్య వడ్డీతో పాటు కలుపుకొని బకాయిల చెల్లింపు నాటికి లెక్కించి చెల్లించాలని కోరుతూ 'స్పీడ్ పోస్ట్' ద్వారా తిరుగు రశీదుతో పాటుగా డిమాండ్ నోటీసు పంపడం జరిగింది.

రుణ సదుపాయం, సెక్యూరిటీ ఇంటరెస్ట్ పొందేందుకు వీలుగా దిగువ పేర్కొన్న ఆస్తులు/అస్సెట్స్ సృష్టించబడినవి:

ఆస్తుల యొక్క షెడ్యూల్: ఆస్తికి సంబంధించి ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు సబ్ జిల్లా, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, నెల్లూరు బిట్-1, సర్వే నెం.1219, చిన్న బజార్, సవరాల వీధి, వార్డు నెం.12, పాత డోర్ నెం.270& 270ఎ, న్యూ డోర్ నెం.553, ఆర్‌సిసి భవనంతో కూడిన నిర్మాణం యొక్క అస్సెస్‌మెంట్ నెంబ. 1031013269, హెచ్ఎస్‌సి నెం.3313301178232, 3313301038936, 3313301018209, 331330043623, 3313301005418, హద్దులు: (ఎస్.నెం.కేసు నెం.316), తూర్పు: 18 అడుగుల వెడుల్ప ఎన్.చంద్రశేఖరం యొక్క నివాసం యొక్క గోడ, కొంత భాగం కాంపౌండ్ గోడ కందకం వరకు విస్తరించి ఉన్నది, పడమర: రేనత్ లక్ష్మమ్మ యొక్క నివాసం మరియు సైట్, ఉత్తరం: కందకం ఛానెల్ (ప్రస్తుతం మున్సిపల్ రోడ్డు), దక్షిణం: సవరాల వీధి, ఈ రెండు కలుపుకొని ఆర్‌సీసీ భవనంతో పాటుగా గ్రౌండ్ ఫ్లోర్ యొక్క విస్తీర్ణం 360చ.అ. మరియు మొదటి అంతస్తు విస్తీర్ణం 1080చ.అ. మరియు రెండో అంతస్తు విస్తీర్ణం 1440చ.అ. ఫిట్టింగ్స్ మరియు ఫిక్చుర్స్‌తో పాటుగా కలుపుకొని ప్రస్తుత మీటర్లు మరియు వాటర్ ట్యాపులు ఎలక్ట్రికల్ కనెక్షన్స్ లేట్రీన్. బాత్‌రూమ్స్ మరియు అన్ని రకాల ఈస్‌మెంటరీ హక్కులతో పాటుగా కలుపుకొని పేర్కొనబడినది.

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా గౌరవ ఎన్‌సీఎల్‌టీ, చెన్నై వారు 09-11-2022 తేదీన సి.పి. నెం.69-76/2022లో జారీ చేసిన ఆదేశాల మేరకు మెసర్స్ శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్‌ను మెసర్స్ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీగా స్కీమ్ ఆఫ్ అమాల్గమేషన్ ప్రకారం మెర్జ్ చేయబడింది. దీని తదనంతరం, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ సంస్థ సర్టిఫికేట్ ఆఫ్ ఇన్‌కార్పొరేషన్ పేరు మార్పిడికి అనుగుణంగా కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ ధ్రువీకరణకు అనుగుణంగా మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా 30-11-2022 తేదీ నుంచి మార్చబడింది.

ఇందుమూలంగా తమరికి తెలియజేయునది ఏమనగా బకాయి ఉన్న మొత్తాన్ని భవిష్య వడ్డీ తో పాటుగా మొత్తం బకాయి చెల్లింపు తేదీ వరకు లెక్కించి నోటీసు ప్రచురణ తేదీ నుంచి 60 (అరవై రోజులు) రోజుల్లోపు తిరిగి చెల్లించాలని కోరడమైనది, ఒకవేళ బకాయిని తిరిగి చెల్లించడంలో విఫలమైనట్టయితే దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(4) ప్రకారం సంక్రమించిన హక్కులను సద్వినియోగం చేసుకొని సెక్యూరిటీ ఆస్తులపై ఉన్న సెక్యూరిటీ ఇంటరెస్ట్‌ను ఎన్‌ఫోర్స్ చేసుకోగలమని తెలియజేయనైనది. సర్ఫేసి యాక్ట్‌లోని సెక్షన్ 13(8) ప్రకారం మరియు దీనిలో పొందుపర్చబడిన నిబంధనలకు అనుగుణంగా ఇందుమూలంగా తమరికి తెలియజేయునది ఏమనగా బకాయిలను చెల్లించి సెక్యూరిటీలను విడిపించుకునేందుకు అనుసరించాల్సిన నిబంధనల గురించి తెలుసుకోవచ్చును.

దయచేసి గమనించాల్సిన విషయం ఏమిటంటే సదరు యాక్ట్‌లోని సెక్షన్ 13(13) ప్రకారం,
తమరు ఈనోటీసు ముట్టిన తర్వాత పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తులను అమ్మడం, లీజుకు ఇవ్వడం లేదా మరేఇతర మార్గాల ద్వారా (సాధారణ వాణిజ్యంలో భాగంగా మరేఇతర మార్గాల్లోనూ) విక్రయించేందుకు ప్రయత్నించొద్దు, ఈక్రమంలో ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించాలని భావించినా కచ్చితంగా కంపెనీ నుంచి లిఖితపూర్వకంగా అనుమతి పొందాల్సి ఉంటుంది. సదరు యాక్ట్ ప్రకారం తమరికి తెలియజేయునది ఏమనగా చట్టబద్ధమైన ఇన్‌జంక్షన్/దూరంగా ఉంచబడటం వంటి చర్యల ప్రతిచర్యలకు పాల్పడినట్టయితే సదరు యాక్ట్‌లో పొందుపర్చబడిన నిబంధనలకు అనుగుణంగా నేరంగా పరిగణించబడును.

తేది:30-08-2025
ప్రదేశం: చెన్నై
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SOM DATT FINANCE CORPORATION LIMITED
CIN: L65921TS1993PLC188494,
Regd. Office: 8-2-502/1/A, Ground Floor, JIVI Towers, Road No 7, Banjara Hills, Hyderabad, Telangana, India, 500034, E-mail: compliancesdfl@gmail.com,
Website: www.somdattfin.com

32వ వార్షిక సర్వసభ్య సమావేశం మరియు ఇ-ఓటింగ్ సమాచారపు ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, ఏజియం ప్రకటనలో ఇవ్వబడినట్లు వ్యాపార సమీక్షకుగాను వీడియో కాన్ఫరెన్స్ (వీసి)/ ఇతర ఆడియో విజువల్ మాధ్యమాలు (ఒఎవిఎం) ద్వారా **గురువారం, 25 సెప్టెంబర్, 2025**న **మ॥ 12:00గం.లకు సోమ్ దత్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్** (కంపెనీ) యొక్క 32వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజియం) నిర్వహించబడును. సర్క్యులర్ నెం.లు 14/2020 తేది: ఏప్రిల్ 8, 2020, 17/2020 తేది: ఏప్రిల్ 13, 2020, 20/2020 తేది: మే 05, 2020 మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ ("ఎంసిఏ") ద్వారా జారీచేయబడిన ఇటీవలి 09/2023 తేది: సెప్టెంబర్ 25, 2023గా జారీచేయబడిన తగిన సర్క్యులర్స్ మరియు సమయానుసారం (ఇందు తదుపరి సేకరణలో "సర్క్యులర్"గా పేర్కొనబడును) సెక్యూరిటీస్ ఎక్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ)చేత జారీచేయబడిన సర్క్యులర్ నెం.సెబీ/హెచ్ఓ/డిడిహెచ్ఎస్/పి/సిఐఆర్/2023/0164. తేది: 07 అక్టోబర్ 2023తో చదువబడే సమయానుసారం జారీచేయబడిన అన్ని ఇతర సంబంధిత సర్క్యులర్స్ (ఇందు తదుపరి ఎంసిఏ సర్క్యులర్స్‌గా పేర్కొనబడును) తో అనుసరించి, కంపెనీ ఆర్థిక సం॥ 2024-25 కొరకు వార్షిక నివేదికతోపాటు ఏజియం నోటీసును ఎవరి ఇమెయిల్స్ అడ్రసెస్ అయితే కంపెనీ/ డిపాజిటరీస్‌తో రిజిస్టర్‌చేసుకున్న సభ్యులకు ఎలక్ట్రానిక్ విధానం ద్వారా పంపబడినవి.

ఆర్థిక సం॥ 2024-25 కొరకు కంపెనీ యొక్క వార్షిక నివేదికతోపాటు ఏజియం ప్రకటన, కంపెనీ యొక్క వెబ్‌సైట్ https://www.somattfin.com/Investors/annual-report/ మరియు స్టాక్ ఎక్చేంజీ వెబ్‌సైట్ అనగా., బిఎస్ఇ లిమిటెడ్ వెబ్‌సైట్ https://www.bseindia.com వద్ద మరియు నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (ఎన్ఎస్‌డిఎల్) https:///www.evoting.nsdl.com వద్ద అందుబాటులో ఉంటాయి.

సెబీ లిస్టింగ్ రెగ్యులేషన్స్ యొక్క రెగ్యులేషన్ 44 మరియు సమయానుసారం సవరించినట్లుగా కంపెనీల (మేనేజిమెంట్ & అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 20తో చదువబడే, చట్టం యొక్క సెక్షన్ 108 యొక్క నియమాలతో అనుసరించి, ఏజియం నోటీసులో ఇవ్వబడిన తీర్మాణాలన్నింటిపై ఎలక్ట్రానిక్‌గా సభ్యులకు ఎన్ఎస్‌డిఎల్ ద్వారా సమకూర్చిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానం (ఇ-ఓటింగ్) వినియోగించి వారి ఓటువేయుటకు సదుపాయం కల్పిస్తుంది.

- ఇ-ఓటింగ్ కాలవ్యవధి, సోమవారం, 22 సెప్టెంబర్, 2025 (భా.కా.ప్ర. ఉ॥9:00గం.లు)కు ప్రారంభమై మరియు బుధవారం, 24 సెప్టెంబర్, 2025 (భా.కా.ప్ర సా॥5:00గం.లకు) ముగించబడుతుంది. ఈ కాలవ్యవధిలో, సభ్యులు ఎలక్ట్రానిక్ విధానం ద్వారా వారి ఓటు వేయవచ్చును. ఆ తరువాత ఓటింగ్ కొరకు ఎన్ఎస్‌డిఎల్‌చేత ఇ-ఓటింగ్ మాడ్యూలు డిసబుల్డ్ చేయబడును.
- రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా లేదా ఏజియం వద్ద ఓటుకు అర్హత నిర్ధారణ కొరకు **కటాఫ్ తేది: గురువారం, 18 సెప్టెంబర్, 2025** సభ్యుల ఓటింగ్ హక్కులు కటాఫ్ తేదీ నాటికి కంపెనీ యొక్క చెల్లించిన ఈక్విటీ క్యాపిటల్‌లో వారిచే నిర్వహించబడు సరాసరి ఈక్విటీ వాటాలపై ఆధారపడి ఉంటుంది.
- వీసి/ఓఎవిఎం సదుపాయం ద్వారా ఏజియంలో ఎవరైతే హాజరుదురో మరియు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా తీర్మానాలపై వారి ఓటువేయని మరియు అలా చేయుటలో ఆసక్తి కలిగిలేని అట్టి సభ్యులు, ఏజియం వ్యవధిలో ఇ-ఓటింగ్ విధానం ద్వారా ఓటుకు అర్హత కలిగియుంటారు. ఏజియంకు ముందు వీసి/ఓఎవిఎం ద్వారా రిమోట్ ఇ-ఓటింగ్ చేసిన సభ్యులు ఏజియంలో హాజరుకావచ్చును/పాల్గొనవచ్చును, కాని అచ్చట తిరిగి వారి ఓటువేయుటకు అనుమతించబడరు.
- కంపెనీ వాటాలు కొనుగోలుచేసిన మరియు నోటీసు పంపిన తరువాత కంపెనీ సభ్యుడైన మరియు కటాఫ్ తేదీ నాటికి వాటాలు కలిగియున్న ఎవరైనా వ్యక్తి, evoting@nsdl.co.in వద్ద అభ్యర్థన పంపుట ద్వారా లాగాన్ ఐడి& పాస్‌వర్డ్ పొందవచ్చును. అయితే, ఒకవేళ రిమోట్ ఇ-ఓటింగ్ కొరకు ఎన్ఎస్‌డిఎల్ తో ఇప్పటికే రిజిస్టరైన అతను/ఆమె అప్పుడు అతను/ఆమె ఓటువేయుట కొరకు ప్రస్తుతమున్న యూజర్ ఐడి& పాస్‌వర్డ్‌ను వినియోగించుకోవచ్చును.
- ప్రశాతంగా మరియు పారదర్శక విధానంలో ఇ-ఓటింగ్ ప్రక్రియను నిర్వహించుట కొరకు స్క్రూటినైజర్ గా మెసర్స్ నవీన్ నారంగ్ & అసోసియేట్స్ (సి.పి.నెం:5199) యొక్క ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రటరీ శ్రీమతి జ్యోతి నారంగ్ (ఎం.నెం.ఎఫ్‌సిఎస్ 5698)ని బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు నియమించారు.
- ఒకవేళ మీ ఇ-మెయిల్ అడ్రస్‌ను కంపెనీ/ డిపాజిటరీతో రిజిస్టర్ కాలేదో మీరు ఇ-ఓటింగ్ కొరకు లాగిన్ ఐడి వివరాలు పొందుట కొరకు దయచేసి దిగువ సూచనలను పాటించగలరు.

1) భౌతిక విధానంలో వాటాలు కలిగియున్న వాటాదారులు మద్దతు పత్రాల ఒరిజినల్స్‌తో పాటు ఫారం ఐఎస్ఆర్-1ను కంపెనీ యొక్క రిజిస్ట్రార్ & బదిలీ ఏజెంట్స్, ఇమెయిల్ అడ్రస్ రిజిస్టరింగ్ కొరకు, ఆర్‌సిఎంసి షేర్ రిజిస్ట్రీ ప్రైవేట్ లిమిటెడ్, బి-25/1, ఓఖ్లా ఇండస్ట్రియల్ ఏరియా, ఫేజ్-2, రానామోటర్స్ దగ్గర, న్యూఢిల్లీ-110020కు దాఖలు చేయవలసిందిగా కోరబడుచున్నది.

2) డిమాట్ ఫారంలో వాటాలు కలిగియున్న వాటాదారు, దయచేసి మీ డిపాజిటరీ పార్టిసిపెంట్ (డిపి)ని సంప్రదించండి మరియు మీ డిపి చే ఇచ్చిన సలహా ప్రకారం మీ డీమేట్ ఖాతాలో మి ఇమెయిల్ అడ్రస్& బ్యాంక్ ఖాతా వివరాలును రిజిస్టర్‌చేసుకోవలెను.

ఇ-ఓటింగ్‌కు సంబంధించిన వివరాలు కొరకు, దయచేసి ఏజియం నోటీసును పరిశీలించండి. ఒకవేళ రిమోట్ ఇ-ఓటింగ్‌కు సంబంధించిన ఏవేని సందేహాలు కలిగియున్న, దయచేసి తరుచుగా అడుగు ప్రశ్నలు (ఎఫ్ఎక్యూలు) మరియు www.evoting.nsdl.com ఎయొక్క డౌన్‌లోడ్స్ సెక్షన్ వద్ద అందుబాటులోగల వాటాదారుల కొరకు ఇ-ఓటింగ్ యూజర్ మాన్యువల్‌ను పరిశీలించండి లేదా సంప్రదించండి: టోల్ ఫ్రీ నం.1800-222-990 లేదా evoting@nsdl.co.in వద్ద అభ్యర్థన పంపవచ్చును.

డిపాజిటరీ అనగా., ఎన్ఎస్‌డిఎల్ మరియు సిడిఎస్ఎల్ ద్వారా లాగిన్‌కు సంబంధించిన ఏవేని సాంకేతిక సమస్యల కొరకు డీమాట్ మోడ్‌లో సెక్యూరిటీస్ కలిగియున్న వేరువేరు వాటాదారుల కొరకు హెల్ప్‌డెస్క్.

లాగిన్ రకం	హెల్ప్‌డెస్క్ వివరాలు
ఎన్ఎస్‌డిఎల్‌తో డీమాట్ విధానంలో సెక్యూరిటీస్ కలిగియున్న వ్యక్తిగత వాటాదారులు	లాగిన్‌లో ఏవేని సాంకేతిక సమస్యను ఎదుర్కొన్న సభ్యులు **evoting@nsdl.co.in** వద్ద అభ్యర్థన పంపుట ద్వారా ఎన్ఎస్‌డిఎల్ హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించవచ్చును లేదా టోల్ ఫ్రీ నెం.1800 1020 990 & 1800 22 44 30 పై సంప్రదించవచ్చు.
సిడిఎస్ఎల్‌తో డీమేట్ విధానంలో సెక్యూరిటీస్ కలిగియున్న వ్యక్తిగత వాటాదారులు	లాగిన్‌లో ఏవేని సాంకేతిక సమస్యను ఎదుర్కొన్న సభ్యులు helpdesk.evoting @cdslindiacom వద్ద అభ్యర్థన పంపుట ద్వారా సిడిఎస్ఎల్ హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించవచ్చును లేదా 022-23058738 లేదా 022-23058542-43 పై కాల్‌చేయవచ్చు.

For SOM DATT FINANCE CORPORATION LIMITED
సం/-
క్రిష్ణ చైతన్య
కంపెనీ సెక్రటరీ & కంప్లైన్స్ ఆఫీసర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: ఆగస్టు 29, 2025